1st Year Happy Work Anniversary

షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక


Good for Health
Best for Readers

సంపుటి : 1  సంచిక : 333  ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్  ఆదివారం 23 ఫిబ్రవరి 2025  పేజీలు 8 : వెల 5/-  ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

# బీసీలపై పెద్ద కుట్ర

- బీఆర్ఎస్, బీజేపీలపై సీఎం రేవంత్ ఫైర్
- "తప్పు తప్పు అంటూ బీఆర్ఎస్, బీజేపీ అసత్య ప్రచారం చేస్తున్నాయి
- ఎక్కడ తప్పు జరిగిందో చూపించాలంటూ ఆ పార్టీ నేతలకు సవాల్
- "రాష్ట్ర పార్టీ నేతలకు బీసీ కులగణనపై అవగాహన చేసుకోవాలి
- ప్రతిపక్షాల ఉచ్చులో పడొద్దు
- బీసీలు మౌనంగా ఉంటే మీకే నష్టం
- బీసీలు నిలదీస్తే.. తమ పదవులు పోతాయని బీజేపీ, బీఆర్ఎస్‌లో రెండు వర్గాల వారు కుట్ర చేస్తున్నారు.
- రాహుల్ గాంధీ ఆశయం మేరకే...!
- బీసీ కులగణనపై రేవంత్ రెడ్డి
- కులగణన చారిత్రాత్మకమైన నిర్ణయమన్న ముఖ్యమంత్రి
- కులగణన విషయంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని వెల్లడి



హైదరాబాద్

బీసీ రిజర్వేషన్ల కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తా.. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత పార్టీ బీసీ నేతలదేనని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన బీసీ నేతలతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "తప్పు తప్పు అంటూ బీఆర్ఎస్, బీజేపీ అసత్య ప్రచారం చేస్తున్నాయి.. ఎక్కడ తప్పు జరిగిందో చూపించాలంటూ ఆ పార్టీ నేతలకు సవాల్ విసిరారు. "రాష్ట్ర పార్టీ నేతలకు బీసీ కులగణనపై అవగాహన చేసుకోవాలి. ప్రతిపక్షాల ఉచ్చులో పడొద్దు. బీసీలు మౌనంగా ఉంటే మీకే నష్టం. బీసీలు నిలదీస్తే.. తమ పదవులు పోతాయని బీజేపీ, బీఆర్ఎస్‌లో రెండు వర్గాల వారు కుట్ర చేస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి కొస్తే కులగణన చేస్తామని రాహుల్ గాంధీ మాటిచ్చారు. బలహీన వర్గాలు ముందుకొచ్చి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. మా నాయకుడు ఇచ్చిన మాటను నిలబెట్టాలని బీసీ కులగణన చేశాం" అని రేవంత్ చెప్పారు. "కేసీఆర్ ఒక్క రోజులో సర్వే చేసి కాకి లెక్కలు చెప్పారు. - మిగతా3లో



## రేవంత్ రెడ్డి దివాళాకోరు..

# అబద్ధాల రాయుడు

- మోడీ తలకిందులుగా తపస్సు చేసినా, రాహుల్ గాంధీ వంద జోడో యాత్రలు చేసినా కేసీఆర్ లెక్క రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేరు.
- తెలంగాణ దివాళా తీసిందని రేవంత్ రెడ్డి చెప్పినవన్నీ పచ్చి అబద్దాలే
- గత 15 నెలలుగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రేవంత్ రెడ్డి నుంచి మొదలుపెడితే ప్రతి కాంగ్రెస్ నాయకుడు ఒక ఎజెండా ప్రకారం గోబెల్స్ వారసుల్లాగా తెలంగాణ ఆర్థిక ప్రగతిపై దుష్ప్రచారం చేస్తున్నరు



## 3 రాష్ట్రాల్లో మోదీ పర్యటన

- మధ్యప్రదేశ్ బీహార్ అసోం రాష్ట్రాల్లో 23 నుంచి 25 వరకూ ఆయన పర్యటన
- మధ్యప్రదేశ్‌లో బాగేశ్వర్ ధామ్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూషన్‌ను మోదీ శంకుస్థాపన
- 23వ తేదీన ఆయన మధ్యప్రదేశ్ ఛాతర్‌పూర్ జిల్లాలో పర్యటిస్తారు.
- ప్రధాని 24వ తేదీ సాయంత్రం 6 గంటలకు గౌహతి చేరుకుంటారు

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనుల్లో అపశ్రుతి

- 3 మీటర్ల మేర పడిపోయిన టన్నెల్ పైకప్పు
- తీవ్రంగా గాయపడ్డ ముగ్గురు కార్మికులు.. 8 మంది గల్లంతు
- రక్షించిన తోటి కార్మికులు .. హుటాహుటిన జెన్‌కో హాస్పిటల్‌కు తరలింపు



## పోలీస్ శాఖ అవసరాలు తీరుస్తాం

- దేశంలో తెలంగాణ పోలీస్ కు మంచి పేరు ఉంది
- రాష్ట్రం నగర రాజ్యముగ అభివృద్ధి చెందుతుంది..
- ఆ మేరకు భద్రత పెరగాలి
- దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖకు మంచి పేరు ఉంది
- ప్రధానంగా సైబర్ క్రైమ్ కేసుల పరిష్కారం విషయంలో దేశంలో అగ్రస్థానంలో ఉన్నారు
- ఉప ముఖ్యమంత్రి భట్టి



హైదరాబాద్

రాష్ట్రంలో ప్రతి పౌరుడు సురక్షితంగా జీవిస్తున్నారు అన్న భరోసాతో ఉండాలి, ఆ మేరకు పోలీసు శాఖ అవసరాలు తీర్చే బాధ్యత మేము తీసుకుంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో హోం శాఖ ప్రీ బడ్జెట్ సమావేశాల్లో - మిగతా3లో



## ఆ విషయంలో మాతో ఆటలొద్దు

- కేంద్రానికి కమల్‌హాసన్ వార్నింగ్
- 'తమిళులకు భాష చాలా ముఖ్యమైనది
- మాతో ఈ విషయంలో ఆటలొద్దు
- భాష కోసం ప్రాణాలు కూడా వదిలేశాం
- మా పిల్లలకు కూడా ఏ భాష కావాలో తెలుసు.

## సీఎం రేవంత్ సవాల్‌ను

# స్వీకరిస్తున్నా

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు స్థానాలు గెలుస్తాం
- ఏ ఒక్క హామీకి కనీసం కార్యచరణ కూడా లేదు
- చర్చకు రమ్మనడం హాస్యాస్పదం
- దేనికి చర్చకు రావాలో సీఎం రేవంత్ స్పష్టం చేయాలని: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



నిజామాబాద్

ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు స్థానాలు గెలుస్తామని.. సీఎం రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తున్నానని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. హామీలు అమలుకు ప్రణాళిక, కార్యాచరణ ప్రకటిస్తే చర్చకు సిద్ధమన్నారు. ఏ ఒక్క హామీకి కనీసం కార్యచరణ కూడా లేదు. చర్చకు రమ్మనడం హాస్యాస్పదం. దేనికి చర్చకు రావాలో సీఎం రేవంత్ స్పష్టం చేయాలని కిషన్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలోచించి ఓటేయాలి. బీజేపీని ఆదరించాలి. బీఆర్ఎస్ పాలనలో శాసన మండలి ప్రాధాన్యత తగ్గింది. ఎన్నికల్లో పసుపు బోర్డు ప్రభావం ఉంటుంది. కులగణనకు - మిగతా3లో

## ప్రధాని మోదీ ప్రిన్సిపల్ సెక్రటరీ-2 గా


# ఆర్బీబీ మాజీ గవర్నర్

- ప్రధాని మోదీ ప్రిన్సిపల్ సెక్రటరీ2గా నియమించడానికి క్యాబినెట్ కమిటీ ఆమోద ముద్ర
- తాతా ఉత్తర్వులు ప్రకారం ప్రధాని మోదీ పదవీకాలంతో సమానంగా లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకూ శక్తికాంత్ దాస్ ఈ పదవిలో కొనసాగనున్నారు
- భారత రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) గవర్నర్‌గా సేవలందించిన శక్తికాంత్ దాస్..



## ఢిల్లీ అసెంబ్లీ సమావేశాలకు రంగం సిద్ధం

- ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత తొలిసారి అసెంబ్లీ సమావేశం
- 25వ తేదీన లెఫ్టినెంట్ గవర్నర్ అసెంబ్లీలో ప్రసంగం
- ఇక 27వ తేదీ గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం చర్చ



## బెస్ట్ సోషల్ సర్వీస్-2025

# నేషనల్ అవార్డు అందుకున్న సైనిక గ్రూప్




**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఫిబ్రవరి 22:** సైనిక గ్రూప్ సేవలను గుర్తించి హైదరాబాద్ లోని తెలంగాణ సరస్వతి పరిషత్తు ఆడిటోరియంలో జరిగిన నేషనల్ అవార్డు ఫంక్షన్ లో సైనిక గ్రూప్ సభ్యులను గజమాలతో ఘనంగా సత్కరించి బెస్ట్ సోషల్ సర్వీస్- 2025 నేషనల్ అవార్డును అందజేశారు. సైనిక గ్రూప్ రెండు తెలుగు రాష్ట్రాల్లో త్రివిధ దళాల్లో చేరడానికి ఆసక్తి ఉన్న నిరుపేద విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి కావాల్సిన స్టడీ మెటీరియల్ అందజేస్తూ ప్రతిరోజు రెండు తెలుగు రాష్ట్రాల్లో సైనిక వాట్సాప్ గ్రూప్ ద్వారా ఎనిమిది వేల మందికి ఉచితంగా ఆన్ లైన్ లో కోచింగ్ ప్రీవియస్ పేపర్లు జూమ్ మీటింగ్ ద్వారా త్రివిధ దళాల్లో ఉద్యోగం చేస్తున్న వారితో మోటివేషన్ క్లాసులు నిర్వహిస్తూ ఇప్పటి దాకా వంద మందికి పైగా భారత సైన్యంలో చేరడానికి సైనిక గ్రూప్ ప్రోత్సాహాన్ని అందించారు అలాగే తెలుగు రాష్ట్రాల్లో ఆకలితో అలమటిస్తున్న వారికి అన్ని ప్రసాదాలు ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం ఆపదలో ఉన్న నిరుపేదలకు తమ వంతు సహాయం చేస్తున్న సైనిక గ్రూప్ ను ఈ సందర్భంగా ప్రశంసించారు. సైనిక గ్రూపు వ్యవస్థాపకులు లోకేష్ ముదిరాజ్ ప్రసాద్ ముదిరాజ్ శివ కుమార్ యాదవ్ లాటి సాయికుమార్ లు ఒకవైపు ఉద్యోగం చేస్తూనే ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చేస్తున్న వ్యవస్థాపకులను పలువురు సామాజిక వేత్తలు ప్రముఖులు అభినందిస్తూ ఇలాంటి కార్యక్రమాలను ఇంకెన్నో నిర్వహించాలని సూచిస్తూ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ మనం ఫౌండేషన్ డాక్టర్ చక్రవర్తి బీసీ కార్పొరేషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేరెళ్ల మాల్యాద్రి సింగర్ అర్జున్ సినీ నటుడు హీరో నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సూరారం లో గ్యాస్ పైప్ లైన్

# పగిలి వంట గ్యాస్ లీక్.. భయాందోళనలతో ప్రజలు



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 22:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని సూరారం కాలనీలో పెను ప్రమాదం తప్పింది. రోడ్డు పక్కనున్న చెట్టును తొలగిస్తుండగా గ్యాస్ పైప్ లైన్ పగిలి ఒక్క సారిగా వంట గ్యాస్ ఆ ప్రాంతమంతా వ్యాపించింది. దీంతో ఎప్పుడు ఏం జరుగుతోందనని స్థానికులంతా ఆందోళనకు గురయ్యారు. వివరాల్లోకి వెళ్తే.. సూరారం లోని మల్లారెడ్డి నారాయణ ఆస్పత్రి సమీపంలోని బాలానగర్-నర్సాపూర్ ప్రధాన రహదారి ముందు ఓ చెట్టు మొదలు ను తొలగించేందుకు తవ్వకాలు చేపట్టిన క్రమంలో భాగ్యలక్ష్మీ గ్యాస్ లిమిటెడ్ సంస్థకు చెందిన వంట గ్యాస్ పైప్ లైన్ కు రంధ్రం పడటంతో పెద్ద ఎత్తున గ్యాస్ లీకై ఆ ప్రాంతమంతా వ్యాపించింది. దీంతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఏం జరుగుతుందోనని భయపడి పోయాడు. వంట గ్యాస్ పైప్ లైన్ పగిలిందన్న సమాచారం తెలియగానే భాగ్యలక్ష్మీ గ్యాస్ లిమిటెడ్ కు చెందిన ప్రతినిధులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని వెంటనే మరమ్మతు పనులు చేపట్టారు. వీలైనంత తక్కువ సమయంలోనే లీకేజీని అరికట్టారు. దీంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. అయితే.. సూరారం కాలనీ పరిసర ప్రాంతాల్లో తరచూ భాగ్యలక్ష్మీ గ్యాస్ లిమిటెడ్ కంపెనీ నుంచి గ్యాస్ లీకవ్వడం పరిపాటిగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. భూగర్భంలో గ్యాస్ పైప్ లైన్ ఏర్పాటు చేసినప్పుడు గుర్తింపు చిహ్నాలు పెడితే ఇలాంటి ఘటనలు జరిగేవి కావని స్థానికులు అంటున్నారు.

### బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల విస్తృత ప్రచారం





**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి.ఫిబ్రవరి 22:** భారతీయ జనతా పార్టీ ఎల్లారెడ్డి పేట మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థి అంజిరెడ్డి కి మరియు టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్య కు మద్దతు గా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బీజేపీ శ్రేణులు విస్తృత ప్రచారం చేశారు. బిజెపి పార్టీ కార్యకర్తలు , నాయకులు ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ మరియు టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు అంజిరెడ్డి, కొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. పట్టభద్రుల బంగారు భవిష్యత్తుకు న్యాయవాదుల సంక్షేమానికి భారతీయ జనతా పార్టీ కృషి చేస్తుందని మండల అధ్యక్షుడు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చందుపట్ల లక్ష్మారెడ్డి బందారపు లక్ష్మారెడ్డి కోనేటి సాయిలు, బోడవాత్ రవి, దాసరి గణేష్ ,నంది నరేష్, దరావత్ రవి, వంగల రాజు, బొమ్మాడి స్వామి, కృష్ణ హరి, జితేందర్, దయాకర్ ప్రదీప్ రెడ్డి ,శరత్ రెడ్డి, రొడ్డ మహేష్ రేపాక రామచంద్రం, కమ్మరి ఆంజనేయులు, ఉడుగుల యాదగిరి శ్రీనివాస్ రెడ్డి, ప్రకాష్ ప్రదీప్ రెడ్డి ,కిషన్ రెడ్డి, ప్రశాంత్, దయాకర్, మహేష్ మల్లన్న, నవీన్, గణేష్ రమేష్ తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అలరించిన కళ్యాణి

# మ్యూజిక్ అకాడమీ అన్నమయ్య స్వరార్చన



**షణ్ముఖ వెలుగు, శేరిలింగంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 22:** డా. శోభా రాజు ఆధ్వర్యంలో ప్రతి శనివారం జరుగుతున్న అన్నమయ్య స్వరార్చనలో భాగంగా కళ్యాణి మ్యూజిక్ అకాడమీ "గణేశ పంచరత్నము, చూడరమ్మ సతులాల, భోపాలి రాగం, అదివో అల్లదివో, అమృత వర్షిణి రాగం, పిడికిట తలంబ్రాల, జగడపు చనవుల జాజర, సిరుత నవ్వులవాడె సిన్నెక్క, బ్రహ్మమొక్కటే" అనే బహుళ ప్రాచుర్యం పొందిన అన్నమయ్య సంకీర్తనలు భక్తితో పాడగా వారి సితార శిష్య బృందం "బి. శారద, ఎస్. నిర్మల శ్రీ, కుమారి ఎస్. రిషిక, డి. రవి తేజ, కుమారి వై. నందిత,జి. ఎన్. ఏ. కాత్యాయని,బి. శ్రీదేవి, కుమారి ఏ. సంవిధ" సితార తో అలరించగా, వీరికి "బి. వి. రమణ మూర్తి, జగన్ దత్తు, డి. స్వాతి, మనోజ్ మోహంటి" సంయుక్తంగా తబలా మీద వాయిద్య సహకారం అందించారు. కాగా, వీరి స్వరార్చన మాధుర్యానికి శ్రీమతి బి. మణి, ఆనంద్ చక్కని వ్యాఖ్యానాన్ని అందించి అందరి ప్రశంసలు పొందారు. కళాకారులను అన్నమాచార్య భావనా వాహిని సంస్థ నిర్వాహకులు లక్ష్మీ జ్ఞాపికలు తో సత్కరించారు. చివరిగా శ్రీ స్వర సిద్ధి వేంకటేశ్వర స్వామి వారికి అంగనలీరే మంగళ హారతులు అందించి విచ్చేసిన భక్తులందరికీ ప్రసాద వితరణ జరిపారు.

## నారాయణ పూర్ లో ఘనంగా

# హనుమాన్ ఆలయ వార్షికోత్సవ వేడుకలు




**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఫిబ్రవరి 22:** ఎల్లారెడ్డి పేట మండల నారాయణపూర్ గ్రామంలో హనుమాన్ దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఉదయం స్వామి వారి చిత్రపటం తో గ్రామంలో ఊరేగింపు నిర్వహించిన అనంతరం హోమం నవగ్రహ పూజ తదితర కార్యక్రమాలు అర్చకులు గోపాల్ చారి, నవీన్ చారి ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మంగళ హారతులతో స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లద్దునూరి హనుమాండ్లు, రిటైర్డ్ అసిస్టెంట్ కమిషనర్ నునుగొండ మల్లయ్య నాయకులు నిమ్మ సుధాకర్ రెడ్డి నల్ల పరశురాములు నిమ్మ నారాయణరెడ్డి బొమ్మిడి రాజలింగం సూర నర్సయ్య, మోతే లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సీతారాంపురం ఎంపిపి ఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మండల విద్యాశాఖ అధికారి



**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి ఫిబ్రవరి 22:** సీతారాంపురం మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మరిపెడ మండల విద్యాశాఖ అధికారిణి గాదె అనితా దేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలలోని రికార్డులను తనిఖీ చేసి రికార్డుల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఆపార్ ఐడి లు తొంభై ఎనిమిది శాతం పూర్తి చేసినందుకు గాను ఉపాధ్యాయులను ఆమె అభినందించారు.పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఆధార్ వాలిడేషన్ చేసి అపార్ ఐడి లు పూర్తిచేయాలని అన్నారు. విద్యార్థుల సంఖ్యను ఇంకా పెంచి ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని సూచించారు. సీతారాంపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్,పాఠశాల ఉపాధ్యాయులు మంగిలాల్, లింగాల మహేష్ గౌడ్ సందీప్, వెంకటేశ్వరావు, కవిత,సారిక,సిఆర్పీ రమేష్ తదితరులు ఉన్నారు.

### ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ కు



### మద్దతుగా జన హితం స్వచ్ఛంద సంస్థ ప్రచారం

**షణ్ముఖ వెలుగు ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఫిబ్రవరి 22:** ఫిబ్రవరి 27 న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఉస్మానియా యూనివర్సిటీ బిడ్డ, ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణకు మద్దతుగా ఇబ్రహీం పట్నం మండలంలోని డబ్బా, అమ్మక్కపేట, తిమ్మాపూర్,ఇబ్రహీంపట్నం గ్రామాల్లోని పట్టభద్రులను కలిసి జనహితం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు న్యాయవాది జె.డి.సుమన్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికలు కార్పొరేట్ శక్తులకు సామాన్యునికి మధ్యన జరుగుతున్నాయని అన్నారు. పట్టభద్రులు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అన్ని విధాలుగా సరైన అభ్యర్థి అయిన ప్రొఫెసర్ ప్రసన్న హరి కృష్ణకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి మద్దతుగా నిలవాలన్నారు.ప్రసన్న హరికృష్ణ ఉస్మానియా యూనివర్సిటీలో చదువుతున్నప్పటి నుండి అన్యాయాలను ప్రశ్నించే వాడని, లక్షలాది మంది విద్యార్థులకు గైడెన్స్ ఇస్తూ పేద మధ్యతరగతి విద్యార్థులకు, నిరుద్యోగులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందించారాని గుర్తు చేసారు. మండలిలో విద్యార్థి, నిరుద్యోగుల గొంతుక గా ప్రసన్న హరికృష్ణ ఉంటాడని మిగితా అభ్యర్థులు కేవలం వాళ్ళ రాజకీయ, వ్యాపార ప్రయోజనాల కోసం మాత్రమే ఈ ఎన్నికల్లో నిలబడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో నేమురి నరేష్,నవ్వోతు రాజేందర్, రఘు, మహిపాల్,నవీన్ తదితరులు పాల్గొన్నారు



### బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్

**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు మండల ప్రతినిధి ఫిబ్రవరి 22:** అడ్డగూడూరు మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు వడకాల రాంరెడ్డి తల్లి రాములమ్మ, బండ కొమురయ్య తల్లి నరసమ్మ, బాలెంల నర్సింహ తల్లి సాలమ్మ ఇటీవలే మృతి చెందడంతో విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ పరామర్శించారు అనంతరం లక్ష్మీదేవి కాలువ మాజీ సర్పంచ్ చెరుకు సామేలు దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, దర్శనల అంజయ్య, పూలపల్లి జనార్ధన్ రెడ్డి, పొన్నాల వెంకటేశ్వర్లు, చిప్పలపల్లి మహేంద్ర నాద్, శ్రీరాముల అయోధ్య,చౌగాని సత్యం గౌడ్, పరమేష్ గౌడ్, గజ్జెల్లి రవి ,గూడెపు పరమేష్, బాలెంల బాబు మహాజన్, బాలెంల నరేందర్,తాళ్లపల్లి కృష్ణ, బాలెంల అరవింద్, పయ్యావుల రమేష్, బాధిత కుటుంబ సభ్యులు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

### జగిత్యాల కరీంనగర్ జిల్లాల్లో యూరియా కొరత - పట్టించుకోని వ్యవసాయ శాఖ అధికారులు

యూరియా బ్లాక్ దందాను నివారించాలి




**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు ఫిబ్రవరి 22:** ఉమ్మడి కరీం నగర్ జిల్లాలో యూరియా దొరక్క రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ ఒక ప్రకటనలో అన్నారు. రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. యూరియా కోసం రైతులు రోజుల తరబడి ఎదురు చూడాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. రైతులే రోడ్ల మీదకు వచ్చి ఆందోళన చేస్తుంటే ప్రభుత్వ యంత్రాంగం కండ్లు మూసుకొని గాడిద పండ్లు తోముతుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వెనకటి రోజులను చూపిస్తుందని విమర్శించారు. యూరియా కొరత జిల్లా అంతటా నెలకొందని ప్రభుత్వ యంత్రాంగం మొద్దు నిద్రలో, మాముళ్ళ మత్తులో తూలుతుందని ఆరోపించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న వ్యవసాయ శాఖ అధికారులు, ఫర్టిలైజర్ షాపుల యాజమాన్యాలతో కుమ్మక్కై కృత్రిమంగా యూరియా కొరతను సృష్టించి బ్లాక్ లో ఎక్కువ రేట్లకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. యూరియాను బ్లాక్ చేయకుండా కొరత లేకుండా రైతుల అవసరాలకు అనుగుణంగా సరఫరా చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేని యెడల ఏఐఎఫ్ బి ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని కరీంనగర్ జిల్లా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ హెచ్చరించారు.

## జోరుగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం





**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఫిబ్రవరి 22:** ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నిక ప్రచారాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముమ్మరంగా జరుగుతుంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి ఓటు వేయాలని పట్టభద్రులను కాంగ్రెస్ పార్టీ నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, పట్టణ అధ్యక్షులు బాబు, శ్రీ పాల్ రెడ్డి, ఎడ్ల రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రజలు,ఐటీ ఉద్యోగుల కోసం ప్రత్యేక యాప్

**శేరిలింగంపల్లి జన సేన పార్టీ ఇంచార్జి కే.మాధవరెడ్డి**



**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 22 :** తమ చేతిలో ఉన్న స్మార్ట్ ఫోన్ సాయంతోనే ప్రజలు వారి సమస్యలపై తమకు ఫిర్యాదు చేసి పరిష్కారం పొందవచ్చని శేరిలింగంపల్లి జన సేన పార్టీ ఇంచార్జి కే.మాధవరెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం జన సేన పార్టీ ఇంచార్జి మాధవ రెడ్డి శేరిలింగంపల్లి నియోజకవర్గానికి మాధవ రెడ్డి పేరుతో ప్రత్యేక యాప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాధవ రెడ్డి మాట్లాడుతూ ఈ యాప్ ద్వారా ప్రజలు, ముఖ్యంగా ఐటీ ఉద్యోగులు, జన సేన టీంతో నేరుగా సంప్రదించవచ్చని, తమ సమస్యలను తెలియజేసి, అవి జన సేన కోర్ టీం కు నేరుగా చేరేలా చేయవచ్చని మాధవరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో చందా నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి వులిసి శ్రీనివాసరావు , హఫీజ్ పేట్ ప్రధాన కార్యదర్శి నిరంజన్ కుమార్ కొండాపూర్ డివిజన్ అధ్యక్షులు సుధాకర్, కో ఆర్డినేషన్,శ్రవణ్ కుమార్, రవి తేజ, పాల్గొన్నారు.


## వైభవంగా ప్రారంభమైన శ్రీ లక్ష్మి వేంకటేశ్వర జాతర మహోత్సవం





**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ మండల ప్రతినిధి ఫిబ్రవరి 22:** మొగిలిపేట గ్రామంలో శనివారం రోజు నుండి సోమవారం వరకు జరిగే శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి జాతర మహోత్సవాలు శనివారం రోజున వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ ఆలయ ధర్మకర్త లు టి పిసిసి డెలిగెడ్ సభ్యులు కల్వకుంట్ల సుజిత్ రావు చంద్రిక దంపతులు, విడిసి సభ్యుల ఆధ్వర్యంలో వైభవంగా ప్రారంభమయ్యాయి. పుణ్య వచనం, మంట స్థాపన, అంకురారోహనం, అఖండ దీపారాధన, ధ్వజారోహణం, వైనతేయ ప్రతిష్ట, అగ్ని మదనం, అగ్ని ప్రతిష్టానం, అంకురారోపణము, నిత్య పూర్ణాహుతి, బలి హరణం, సర్వదేవత ఆహ్వానము, తీర్థ ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలను శనివారం రోజున నిర్వహించారు. సాయంత్రం వేళ జరిగిన పూజా కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అత్యంత భక్తి శ్రద్ధలతో స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం సోమవారం రోజున చేపట్టే మహా కుంభాబిషేకం కార్యక్రమంలో పాల్గొనే మహిళలకు వేద పండితుల చేత కలశాలను అందించారు. ఈ కార్యక్రమంలో విడిసి సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు, మహిళలు, నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన ఎంపీ ధర్మపురి అరవింద్





**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ మండల ప్రతినిధి ఫిబ్రవరి 22:** మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన భారతీయ జనతా పార్టీ కార్యకర్త లవంగ శివ శనివారం రోజున నూతన గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్య అతిథులుగా నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం నిజామాబాద్ లో పసుపు బోర్డు ఏర్పాటులో క్రియాశీలక పాత్ర పోషించిన ఎంపీ ధర్మపురి అరవింద్ కు పసుపు కొమ్ములతో తయారు చేసిన మాల వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం పలు అభివృద్ధి పనులతో పాటు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం సాధించే దిశగా నాయకులతో చర్చించారు. వారితో పాటు జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి కుమార్తె అశ్విత రెడ్డి, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు గోపీడి శ్రీనివాస్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# వ్యవసాయదారులకు ప్రభుత్వం అండగా నిలబడుతుంది



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండల ప్రతినిధి ఫిబ్రవరి 22:** భారత దేశానికి నూనె గింజలు ఎగుమతి చేసే స్థాయికి తెలంగాణ రాష్ట్రం ఎదగాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఆకాంక్షించారు. శనివారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు శనివారం వనపర్తి జిల్లా పెద్ద మందుండి మండలం,వెల్టూరు మోజెర్ల గ్రామాల్లో పర్యటించి రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి, రూ. 8.38 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 10 వేల మెట్రిక్ టన్నుల వ్యవసాయ గోదాముల నిర్మాణ పనులకు,కొత్తకోట మండలం సంకిరెడ్డి పల్లి శివారులో రూ.200 కోట్ల అంచనా వ్యయంతో ఆయిల్ ఫామ్ ప్రాసెస్సింగ్ యూనిట్ నిర్మాణ పనులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ ఎంపి మల్లు రవి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి,స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి,దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి లతో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా సంకిరెడ్డి పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ లను వినియోగించుకొని ఆయిల్ ఫామ్ సాగులో వనపర్తి జిల్లా నెంబర్ వన్ గా నిలిచేలా రైతులు ఆయిల్ ఫామ్ తోటలను ఎక్కువ మొత్తంలో సాగు చేయాలని సూచించారు. వ్యవసాయదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా నిలబడుతుందని భరోసా కల్పించారు. పాలమూరు నల్లమల బిడ్డ రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి కావడం ఇక్కడి ప్రజలు చేసుకున్న అదృష్టమని రాష్ట్ర అభివృద్ధి కోసం రేయింబవళ్లు కష్టపడుతున్నారని అన్నారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవసాయం సాగునీటి రంగాలను బలోపేతం చేసేందుకు పేద బడుగు బలహీన కర్షక వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు పరితపిస్తున్నారని అన్నారు .మునుపెన్నడూ లేని విధంగా మాట ఇచ్చి మొదటి సంవత్సరంలోనే 40,000 కోట్లతో రైతులకు రుణమాఫీ రైతు భరోసా రైతు బీమా పథకాల ద్వారా రైతుల జేబుల్లో డబ్బులు జమ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి రక్షించుకొని సంరక్షించుకుంటూ అభివృద్ధిని కొనసాగించుకుని బాధ్యత ప్రతి కాంగ్రెస్ మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధుల ప్రజలపై ఉందన్నారు. సుంకిరెడ్డి పల్లి గ్రామ శివారులోని తాండా వాసులకు ఆయిల్ ఫామ్ లో అధిక ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తాండా వాసులకు ఇబ్బంది కలిగేలా ప్రభుత్వం ప్రవర్తించదని వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఆయిల్ ఫామ్ కంపెనీని నిర్మిస్తామని అన్నారు. పెబ్బేరు పట్టణంలో మార్కెట్ యార్డులో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.గోపాల్ పేట మండలం బుద్ధారం గండి దగ్గర (పొల్కే పహాడ్ గ్రామ శివారు)లో నిర్మించనున్న గోపాల్ పేట, రేవల్లి, ఏదుల మండలాలకు సంబంధించిన నూతన మార్కెట్ యార్డు ఏర్పాటు నిర్మాణాలకు,ఖిల్లా ఘనపురం మండలంలో నిర్మించనున్న పెద్ద మండడి, ఖిల్లా ఘనపురం మండలాలకు సంబంధించి నూతన మార్కెట్ ఏర్పాటు నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో విత్తన అభివృద్ధి డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాష,వ్యవసాయ శాఖ కమిషనర్ రఘునందన్ రావు, వనపర్తి జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి,ఎస్పీ రావుల గిరిధర్, డీఎస్పీ వెంకటేశ్వరరావు, ఆయా మండలాల మార్కెట్ యార్డ్ చైర్మన్లు పల్లెపాగు ప్రశాంత్,ప్రమోదిని రెడ్డి, శ్రీనివాస్ గౌడ్,సీడీసీ చైర్మన్ గొల్ల బాబు,అమరేందర్ రెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శులు బోయెజ్ కృష్ణారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కోదండరామిరెడ్డి పెబ్బేరు మాజీ సర్పంచ్ అక్కి సుశీల, మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగాపురం రాంచంద్రారెడ్డి, సురేందర్ గౌడ్,వెంకటేష్ సాగర్,గంధం రంజిత్ కుమార్, వెంకటరమణ, కారుపాకుల వెంకట్రాములు,సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య, మార్కెట్ డైరెక్టర్లు రామ కోటి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ హక్కుల దండోరా పోస్టర్ ఆవిష్కరణ



**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి ఫిబ్రవరి 22 :** ఈనెల 27 28 న నాగార్జున సాగర్ లో నిర్వహించే మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయాలని ఎమ్ హెచ్ డి జిల్లా అధ్యక్షుడు రేణిగుంట్ల కుమార్ మాదిగ, హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి దొడ్డే రాజేంద్రప్రసాద్ మాదిగ లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు పాత మార్కెట్ ఆవరణలో పోస్టర్ ను ఆవిష్కరించిన అనంతరం మీడియా తో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు రావాల్సిన న్యాయ బద్ధమైన వాటా సాధించడానికి దశాబ్దాల సమస్య అయినా వర్గీకరణ అంశాన్ని పరిష్కరించుకోవడానికి మాదిగ జాతిని సంఘటితం చేసి పోరాటాలు చేయడమే సరైన మార్గమని భావించి 30 ఏళ్ల క్రితమే మాదిగ జాతి అస్తిత్వం హక్కుల కోసం దండోరా ఉద్యమాలు చురుకైన నాయకత్వం పోషించడం జరిగింది. తద అనంతరం అంశాలు పరమైన భేదాభిప్రాయాల కారణంగా నూతన జెండా అజెండా లతో నిర్మాణాత్మక లక్ష్యాలతో 2021 సంవత్సరంలో ఫిబ్రవరి 27 న మాదిగ హక్కుల దండోరా సంఘాన్ని స్థాపించుకున్నామని మాదిగ హక్కుల దండోరా సంఘం ఆవిర్భావం నుండి మాదిగ జాతి పక్షాన నిరంతరం పోరాడుతూ జాతికి రావాల్సిన హక్కుల కోసం పాలకులను ప్రశ్నిస్తూనే ఉద్యమిస్తూ ఉన్నామని అన్నారు. వెనుకబాటు తనం జనాభా దామాషా ప్రకారం మాదిగలకు పదకొండు శాతం రిజర్వేషన్ కల్పించాలని హైదరాబాదులో మాదిగ అమరవీరుల స్మారక భవనానికి స్థలం కేటాయించి భవన నిర్మాణం చేపట్టాలని మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయాంలో కేటాయించిన అసైన్డ్, భూదాన్ భూములకు శాశ్వత పట్టాలు మంజూరు చేయాలని, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి దళితుల్లో ఎక్కువ శాతం జనాభా ఉన్న మాదిగలకు జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని పలు డిమాండ్లను పరిష్కరించాలని కోరారు . వీరికి జమ్మికుంట మినీ లెదర్ పార్క్ సాధన చర్మ కార ఉత్పత్తి కారుల సంక్షేమ సంఘం మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ అధ్యక్షులు దొడ్డే శ్రీకాంత్, దొడ్డే రాజు, అంజి స్వామి దాసు, మోతే స్వామి, ఇమ్మడి రాజు, కొమురయ్య, శ్రీనివాస్ లింగయ్య పి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## చెత్తా చదరాలతో జమ్మికుంట మున్సిపల్ వార్డులు - పట్టించుకోని అధికారులు

**ఎన్ని సార్లు విన్నవించినా స్పందించని మున్సిపల్ సిబ్బంది**





**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి ఫిబ్రవరి 22 :** కరీం నగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గ జమ్మికుంట పట్టణంలోని 6 వ వార్డులో ఉన్న చెత్తా చెదారం తో అధ్వానంగా వార్డు దుస్థితిని జమ్మికుంట మున్సిపల్ సిబ్బంది చూసి చూస్తున్నట్టుగా గత 15 రోజులుగా వార్డులో మురికి కాలువలు శుభ్రత అనేది లేకుండా పోయిందని దుర్వాసన తో కంపు వాసనతో అక్కడి వార్డు ప్రజలు తమ బాధలు ఎన్ని సార్లు తమ ఆవేదనను మున్సిపల్ కమిషనర్ కు సిబ్బందికి వార్డు జవాన్ కు వార్డు ఇన్చార్జి కు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చినా విని పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని 6 వ వార్డులో మసీదు ముందు ఖాళీ స్థలంలో చెత్త ఉండడం వల్ల అక్కడ ఉన్న రైల్వే ట్రాక్ అనుకుని మురికి కాలువ దుర్వాసన ద్వారా దోమలు, పాములు చిన్న చిన్న తేళ్లు ఉండటం వలన చుట్టు ప్రక్కల ఇండ్ల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని పలుమార్లు ఫోన్ ద్వారా నగర పంచాయతీ కమిషనర్ కు ఫోన్ ద్వారా చెప్పినా కూడా వారి సమాధానం అక్కడి ఫోటోలు గాని అక్కడి వీడియోలు గాని నాకు పంపగలరని అనడం తప్ప మరి కార్మికులను పంపించి అక్కడ ఉన్న మోరీ లో చెత్త చెట్లను బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయించడం లేదని ఇంటి నల్లా పన్నులు వసూలు చేయడంలో చూపే శ్రద్ధ శుభ్రత పై కూడా చూపాలని ఇప్పటికైనా దీనిపై వెంటనే కమిషనర్ స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ఉప్పల్ రైల్వే స్టేషన్ లో కరీంనగర్-తిరుపతి రైలు నిలిచేలా చర్యలు తీసుకోవాలి

**కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ దృష్టికి బీజేపీ నాయకుల విజ్ఞప్తి**



**షణ్ముఖ వెలుగు కమలా పూర్ మండల ప్రతినిధి ఫిబ్రవరి 22:** హనుమకొండ జిల్లా కమలా పూర్ మండలం పరిధిలో గల ఉప్పల్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు కేంద్ర మంత్రి బండి సంజయ్ ను కలుసుకుని, ఉప్పల్ రైల్వే స్టేషన్ లో కరీంనగర్-తిరుపతి రైలు నిలిచేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు తెలియజేసిన విషయాల ప్రకారం, భూపాలపల్లి, పరకాల, కమలా పూర్ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు రైలు ప్రయాణం చేస్తుంటారని అయితే, ప్రస్తుతం కరీంనగర్-తిరుపతి రైలు ఉప్పల్ స్టేషన్ లో ఆగక పోవడంతో ప్రయాణికులు ఇతర స్టేషన్లకు వెళ్లి రైలు ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఇది ప్రయాణికులకు అసౌకర్యంగా మారుతోందని ఉప్పల్ రైల్వే స్టేషన్ భూపాలపల్లి, పరకాల, కమలా పూర్ ప్రాంతాల ప్రయాణికులకు అనువుగా ఉంటుందని, అక్కడ రైలు నిలిపితే ప్రజలకు ప్రయోజనం ఉంటుందని బీజేపీ నాయకులు బండి సంజయ్ కు వివరించారు. తక్కువ ఖర్చుతో, ఎటువంటి అదనపు మౌలిక సదుపాయాల అవసరం లేకుండా ఈ మార్పు చేయవచ్చని తెలిపారు.నాయకుల అభ్యర్థనను సానుకూలంగా పరిగణించామని,ఈ విషయాన్ని సంబంధిత రైల్వే శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, రైలు నిలిపే అవకాశం పరిశీలిస్తామని హామీ కేంద్ర మంత్రి బండి సంజయ్ ఇచ్చారు. ప్రస్తుతం రైలు ఆగకపోవడంతో ప్రజలు ఇతర స్టేషన్లకు వెళ్లి ఎక్కాల్సి వస్తుండటంతో సమయం,ఖర్చు పెరుగుతున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు. కేంద్ర మంత్రి ఈ విషయాన్ని రైల్వే శాఖకు ప్రతిపాదించడం తో, త్వర లోనే సానుకూల నిర్ణయం వస్తుందని స్థానికులు ఆశిస్తున్నారు. కేంద్ర మంత్రిని కలిసిన నాయకులలో బిజెపి మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ సీనియర్ నాయకులు తోట సురేష్ భూపతి, ప్రవీణ్, వేముల శ్రీనివాస్,రఘు లు కలిసి విజ్ఞప్తి చేశారు